పంట దిగుబడులపై దుమ్ము ప్రభావం

- భారీ వాహనాల రాకపోకలతో ఇక్కట్లు
- నిత్యం నరకం అనుభవిస్తున్నాం
- అధికారులే సమస్యను పరిష్కరించాలి
- ఆలమూరు మండల రైతుల ఆవేదన

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని చొప్పెల్ల, మూలస్థాన అగ్రహారం లంక గ్రామాల్లో గోదావరి నది చెంతన ఏటిగట్టు మార్గానికి ఇరువైపులా ఉన్న పంట పొలాల రైతులు ఎన్నో ఏళ్ల నుండి కంకర దుమ్ముతో నిత్యం నరకం అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వందల సంఖ్యలో మట్టి, ఇటుక వంటి భారీ వాహనాల రాకపోకలను కొనసాగిస్తుండడంతో దుమ్ము పంటలపై పడుతూ దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. వరి, దొండ, బీర, వంగ, పశువుల గడ్డి వంటి అనేక పంటలతో సరైన దిగుబడులు లేక, ఆ దుమ్ముతో ఉన్న కూరగాయలను కోసి తరలించేందుకు కూలీలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రస్తుతానికి సాధారణంగా నీళ్లతో మార్గాన్ని తడపాలని కోరుతూ గత వారం రోజుల నుండి మార్గాన్ని నిర్బంధించినప్పటికీ బట్టీ యాజమాన్యంగాని, సంబంధిత అధికారులు గానీ స్పందించకపోవడం విశేషం అన్నారు. అంతేకాక రాత్రి సమయంలో రైతులు ఎవరు లేకపోవడం గమనించి వారు సాధారణంగా మార్గాన్ని నిలిపేందుకు ఏర్పాటు చేసుకున్న టెంట్లు సైతం తొలగించి వాహనాలను తరలిస్తు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గానీ, బట్టీ యాజమాన్యం గాని స్పందించి తమ సమస్యను పరిష్కరిస్తారని రైతులు కోరుచున్నారు. రైతులు రేలంగి సత్యనారాయణ, ఎర్రంశెట్టి వీరన్న, దాసరి శ్రీనివాస్, శ్రీనివాస్, తోరాటి అర్జున్, ఉప్పలూరి నాగన్న, గవర నారా యణ రావు, గవర గంగారావు, ఉప్పలూరి సత్య నారాయణ, తాడాల రాముడు, కోటిపల్లి శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల ప్రభంజనం

విశాలాంధ్ర - కాకినాడ : పదో తరగతి ఫలితాల్లో కాకినాడ జిల్లా విద్యార్థులు 83.09 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఉత్తీర్ణతలో రాష్ట్రంలో 22వ స్థానం జిల్లాకు లభించిందని జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ పేర్కొన్నారు. ఆయన తన కార్యాలయంలో విలేకరులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు 27671 మంది హాజరు కాగా 22వేల 993 మంది పాసయ్యారని వీరిలో బాలురు 10958 మంది, బాలికల 12035 మంది ఉన్నారని చెప్పారు. మొదటి స్థానం పార్వతీపురం మన్యం, రెండో స్థానం శ్రీకాకుళం, మూడో స్థానం కడపకు, 26వ స్థానం సత్య సాయి జిల్లాకు దక్కిందన్నారు. ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు ప్రత్యేకమైన తరగతులను నిర్వహిస్తామని చెప్పారు. పరీక్ష పాస్ కాని విద్యార్థులకు మే 24న సప్లమెంటు పరీక్షలను నిర్వహిస్తామని దీనికి ఫీజు ఈనెల 23 నుంచి 30 వరకు, ఆలస్య రుసుముతో మే ఒకటి నుంచి 23 వరకు కట్టించుకుంటామని చెప్పారు. 83.09% ఉత్తీర్ణత సాధించిన పట్ల కృషిచేసిన ఉపాధ్యాయులకు డిఇఓ రమేష్ అభినందన తెలిపారు.

విశాలాంధ్ర - గండేపల్లి : (మార్చి 2024)పదో తరగతి పరీక్షా ఫలితాలను సోమవారం మండల విద్యాశాఖ అధికారి నాయక్ వెల్లడించారు. గండేపల్లి మండలంలో మొత్తం 529 విద్యార్థులు హాజరుకాగా 401 మంది ఉత్తీర్ణులు అయ్యారని, ఉత్తీర్ణత 75శాతము ఉందని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తీర్ణత శాతము 72% గాను, ప్రైవేటు పాఠశాలలో ఉత్తీర్ణత శాతము 92% ఉందని ఎంఈఓ తెలిపారు. మండలంలో మొదటి స్థానము కుమారి బిఎన్వి సత్య శ్రీ 577 మార్కులు, (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండేపల్లి) సాధించింది. రెండవ స్థానం అడబాల చందు శ్రీ 570 మార్కులు (తక్షశిల స్కూల్), మూడవ స్థానము వైవి సిద్ధార్థ 568 మార్కులు (సూర్య తేజ పబ్లిక్ స్కూల్) మొదటి మూడు స్థానాలు సాధించారు. మండలంలో 100% సాధించిన పాఠశాలలుగా శ్రీ కిరణ్ , ఎస్ఆర్ స్కూల్ నమోదు అయ్యాయి. పదో తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఎంఈఓ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలో పదవ తరగతి పరీక్షల్లో 79 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎమ్ఈఓ స్వామి తెలిపారు. జగ్గంపేట మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని 1221 మంది విద్యార్థులకు 968 ఉత్తీర్ణత సాధించారని, 253 పాస్ కాలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని బాకూరి జ్యోతిక దేవి అపురూప రమ్య 592 సాధించి ప్రథమ స్థానం సాధించడం జరిిందన్నారు. రెండోవ స్థానంలో గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని జి యామిని, మూడోవ స్థానంలో కాండ్రెగుల జిల్లా పరిషత్ విద్యార్థిని డి మనీషా సాధించారన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో శ్రీ చైతన్య స్కూలు విద్యార్థి పల్లికొండ నాగ శ్రీనివాస్ 594 మార్కులు సాధించారని తెలిపారు.

విశాలాంధ్ర - అల్లవరం : అల్లవరం మండలం ఓడలరేవు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి పినపోతు ఈషిత 595/600 మార్కులతో స్టేట్ 2, జిల్లా ఫస్ట్, మండలం ఫస్ట్, స్కూల్ ఫస్ట్ సాధించిందని హెచ్ఎంకె మూర్తి తెలిపారు. హెచ్ఎం మూర్తి, హైస్కూల్ స్టాఫ్ ఈషితను స్వగృహం వద్ద ఘనంగా సన్మానించారు. ఈషిత స్టేట్ లెవెల్లో 2 ర్యాంక్ రావొచ్చని తల్లి తండ్రులు, టీచర్స్ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కూతురు ప్రతిభను చూసి తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హైస్కూ ల్ సిబ్బంది మొత్తం ఈషిత స్వగృహం వద్ద సందడి వాతావరణాన్ని తలపించారు.

విశాలాంధ్ర-దేవరపల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో ఫలితాలలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరపల్లికి చెందిన విద్యార్థి మిరియాల త్రివిక్రమ్ 575 మార్కులతో మండలంలోని మొదటి ర్యాంకు సాధించాడు. అత్యధిక మార్కులు పొందిన భాష్యం స్కూల్కి చెందిన విద్యార్థి అంబటి రేవంత్ 594 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో ఉన్నాడు. శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 592 మార్కులతో సింగలూరి తేజ, హర్షవర్ధన, సెయింట్ జోసెఫ్ పాఠశాలల నుండి 587 మార్కులతో ఎం గౌతమ్, వై శ్రీ రామ్ అనే విద్యార్థులు మూడవ స్థానంలో ఉన్నారు. అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులందరికీ కూడా మండల విద్యాశాఖ తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు .

విశాలాంధ్ర - పెద్దాపురం : కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తన ప్రతిభను కనపర్చారు. పెద్దాపురం మండలం కొండపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి వానపల్లి గౌరీ జ్యోతి పదవ తరగతి ఫలితాల్లో 584 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచినట్లు మండల విద్యాశాఖాధికారి ప్రభాకర శర్మ సోమవారం తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట పాఠశాలలో వెరసీ సుమారు 1591 మంది పరీక్షలు రాయగా 1226 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. మండలంలో 77.06 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలకు సంబంధించి భాష్యం విద్యార్థి బి మోహన్ సంతోష్ 591 మార్కులుతో టాపర్గా నిలిచినట్లు ఎంఈఓ తెలిపారు.

విశాలాంధ్ర - రాజానగరం : పదో తరగతి ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలాల ఫలితాలు వెలువడ్డాయని మండల విద్యాశాఖ అధికారులు ఎం.రామన్న దొర, గుబ్బల జ్యోతి ప్రసాద్ అన్నారు.పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల సందర్భంగా రాజానగరం ఎంఈవోలు చరవాణిలో సోమవారం మాట్లాడుతూ రాజానగరం మండలంలో మొత్తం 15 ప్రభుత్వ పాఠశాలల నుండి 773 మంది పరిక్షలకు హాజరుకగా 523 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. దీంతో 68.31శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు చెప్పారు. సంపత్ నగరం హై స్కూల్ కి చెందిన లోశెట్టి రేఖ రామ చరణ్(571), రాజానగరం హై స్కూల్ కి చెందిన మేడ సాత్విక్(568), సంపత్ నగరం హై స్కూల్ కి చెందిన వీర లీల కైలాస్(554) మార్కులతో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారన్నారు.అలాగే 11 ప్రైవేట్ పాఠశాలల నుండి 322 మంది పరిక్షలకు హాజరు కాగా వారిలో 302 మంది ఉత్తీర్ణత అయ్యారని, దీంతో 93.79 శాతం పొందరాన్నారు. తొకాడ కి చెందిన దుప్పలపూడి షణ్ముఖ వీర పూజిత(580), కానవరం గాయత్రీ విద్యాసంస్థలకు చెందిన ఎం.సురేంద్ర(574), కెవిఎస్ కిరణ్ (570), సిహెచ్ హరిక (570) మార్కు లతో ప్రథమ, ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించినట్లు విద్యాధికారులు తెలిపారు.

విశాలాంధ్ర - తాళ్ళపూడి : పదోతరగతి పరిక్ష ఫలితాల్లో తాళ్ళపూడి మండలం అన్నదేవరపేట జెడ్పి ఎచ్ స్కూల్ విద్యా ర్థిని కె.ఎస్.ఎస్.ఐశ్వర్య 576 మార్కులు సాధించి మండలం లోనే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని గా గుర్తింపు పొందిం దని తాళ్ళపూడి ఎంఈఓ బాలామణి, ఎంఇఓ2 నెహ్రూ వెల్లడిం చారు. మండలంలో 76 శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు, ప్రథమ స్థానంలో 576తో ఐశ్వర్య అన్నదేవరపేట , ద్వితీయ స్థానం లో 575 మార్కులతో టి.రోజా, మలకపల్లి హై స్కూల్ తృతీయ స్థానంలో 569 మార్కులతో వై. అనూష పెద్దేవం హై స్కూల్ విద్యార్థులు సాధించారు. మండలం మొత్తం 448 మందికి 334 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంఇఓలతో పాటు ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

కోలాహలంగా కన్నబాబు నామినేషన్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రూరల్ పరిధిలోని రమణయ్యపేట, సర్పవరం చుట్టుపక్కల గ్రామాలు ఫ్యాన్ ప్రభంజనంతో పులకరించింది. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు నామినేషన్ వేస్తున్నారనే సమాచారంతో ఆ గ్రామ వీధులన్నీ కార్యకర్తలు, ప్రజలతో నిండిపోయాయి. కాకినాడ పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, సినీ డైరెక్టర్ కురసాల కళ్యాణ్ కృష్ణ, జడ్పీటీసీలు నూరుకుర్తి రామ కృష్ణ(కిట్టు), యాళ్ల సుబ్బారావు, ఎంపీపీలు పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, గోపిశెట్టి పద్మజా బాబ్జి, కరప మండల సర్పంచుల సమైక్య అధ్యక్షుడు రొక్కాల గణేష్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ జంగా గగరిన్, సర్పంచ్ , జేఎన్టీయూ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బెజవాడ సత్యనారాయణతో కలిసి స్థానిక వైద్య నగర్ నుంచి వినాయక కేఫ్, నాగ మల్లి తోట మీదుగా సర్పవరం తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ డైరెక్టర్ అనుసూరి ప్రభాకర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లింగం రవి, నన్నయ యూనివర్సిటీ ఎడ్యుకేట్ మెంబర్ గొల్లపల్లి రాజ కుమార్, ఉభయగోదావరి జిల్లాలో మహిళా రీజనల్ కోఆర్డినేటర్ జమ్మల మడక నాగమణి, కరప మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ గీసాల శ్రీను, సర్పంచులు రాందేవు సూర్య ప్రకాశరావు, సాదే ఆశాజ్యోతి కుమార్ నాయకులు కడియాల చిన్నా, కోమల సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు, మహిళలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి వంగా గీతా నామినేషన్

విశాలాంధ్ర - పిఠాపురం : వైయస్సార్సీపీ పిఠాపురం అభ్యర్థి వంగా గీతా విశ్వనాథ్ సోమవారం నామినేషన్ జన ప్రభం జనం సాక్షిగా వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో వేలాదిమంది నడుమ కోలాహలంగా జరిగింది. ఈ సందర్భంగా వైస్సార్సీపీ అభ్యర్థి వంగా గీతా విశ్వనాథ్ మీడియాతో మాట్లాడుతూ, ఈరోజు జరిగిన నామినేషన్ కార్యక్రమం లా లేదని విజయోత్సవ ర్యాలీగా ఉన్నదని, ఓటర్లు వేలాదిగా పార్టీ పై అభిమానంగా విచ్చేశారని, దీన్ని బట్టి సీఎం జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమంను ప్రజలు గుర్తించి మళ్ళీ వైస్సార్సీపీ ప్రభుత్వంను రెండోసారి కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ అభ్యర్థి చల్లమలశెట్టి సునీల్, ఎంపీపీ కారే సుధా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు చెట్టుబత్తిన సురేష్ కుమార్, మాదిరెడ్డి దొరబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ గండేపల్లి సూర్యావతి బాబి, వైస్ చైర్ పర్సన్లు పచ్చిమళ్ళ జ్యోతి అప్పలరాజు, కొత్తపల్లి పద్మ బుజ్జి, ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోప్పన శివనాథ్, జ్యోతుల భీముడు, మొగలి అయ్యారావు, వజ్రపు బాబి, బోను దేవా పాల్గొన్నారు.

బీజేపీ ఉపాధ్యక్షునిగా ఉమ్మిడి వెంకట్రావు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : జిల్లా లో భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడిగా ఉమ్మిడి వెంకట్రావు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఏలేశ్వరంలో ఆయన స్వగృ హంలో నియామక ఉత్తర్వులను జిల్లా అధ్య క్షుడు చిలుకూరి రామకుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీఏ అధికారంలోకి రానుందని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి వరుపుల సత్యప్రభ మంగళవారం నామినేషన్ దాఖలు చేస్తారని ఈకార్యక్రమానికి ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా సైనిక్ సెల్ కన్వీనర్ కర్రి ధర్మరాజు మాట్లాడుతూ బిజెపి హయాంలో దేశ రక్షణ విభాగం మరింత ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు కురాకుల రాజా, పట్టణ కార్యదర్శి గొల్లపూడి గణేష్, బీజేపీ నాయకుడు పోతాబత్తుల పెద్దబాబు ఉన్నారు.

మత్స్యకారులకు పరిహారం ఇప్పిస్తా

30వేల ఇళ్లు నిర్మించి ఇస్తా

ఎమ్మెల్యే ద్వారంపూడి



విశాలాంధ్ర - కాకినాడ :రానున్న ఎన్నికల్లో తనను మరోసారి గెలిపిస్తే ఇప్పటికే స్థలాలు ఇచ్చిన 30వేల మంది లబ్ధిదారులకు 18 నెలల్లో సొంతింటికల సాకారం చేస్తానని వైఎస్ఆర్సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖరడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమవారం నామినేషన్ వేసిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2019లో ఎమ్మెల్యేగా ఎన్నిక కావడానికి ముందు, ఎన్నికయ్యాక ఐదేళ్లలో జరిగిన అభివద్ధిని బేరీజు వేసుకుని వచ్చే ఎన్నికల్లో తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, కాకినాడలో గతంలో ఏ ఎమ్మెల్యే హయాంలో జరగని విధంగా తాను చేసిన అభివద్దే వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తాయని ధీమాగా చెప్పారు. మళ్ళీ గెలిచాక 30 వేల ఇళ్ళ నిర్మాణంతోపాటు, ఓఎన్జీసీ కారణంగా నష్టపోయిన మత్స్యకారులందరికీ పరిహారం ఇప్పించేందుకు కషి చేస్తానన్నారు. సముద్ర వేటనే జీవనాధారంగా చేసుకుని జీవించే మత్స్యకారులు చమురు సంస్థలు కారణంగా ఎంతో నష్టపోయారని, వీరందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాటకు కట్టుబడి పనిచేసే తనను మళ్ళీ ఆశీర్వదించాలని కోరారు.

మేడే వారోత్సవాలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే వారోత్సవాలను విజయవంతం చేయాలని, మే ఒకటో తేదీ నుండి మే 5వతేదీ కార్లమార్క్స్ జయంతి వరకు జరుగు కార్యక్రమాలకు అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ దేవరపల్లి మండలం దుద్దుకూరు యూనియన్ ఆఫీస్ వద్ద ప్రగశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ ఆధ్వర్యంలో మేడే కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లారీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు ప్రసాదరావు, కొమ్మర రాజు చిన్ని , సుబ్బారావు ,వెంకటేష్, లోడింగ్ ట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ కల్లేపల్లి పండు, సామ్యూల్ రాజ్ సుబ్రహ్మణ్యం , వెంకటేష్ లారీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పురందేశ్వరికి కొవ్వూరు నాయకుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర - కొవ్వూరు : రాజమండ్రి పార్లమెంట్ బీజేపీ జనసేన టీడీపీ ఉమ్మడి అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరికి కొవ్వూరు నియోజకవర్గ దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి కంటమణి రామకృష్ణలు, జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండలం పార్టీ ప్రెసిడెంట్ పట్టికూటి వెంకటేశ్వరరావు, కొవ్వూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు కాకర్ల సత్య నారాయణ , టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ ప్రదర్శనతో ఎమ్మెల్యే రాజప్ప నామినేషన్

మద్దతుగా పాల్గొన్న జనసేన, బీజేపీ నాయకులు

విశాలాంధ్ర - సామర్లకోట : భారీ సమీకరణ, బైక్ ర్యాలీ మధ్య కూటమి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పెద్దాపురం శాసన సభ్యుని పోటీకి నామినేషన్ దాఖలు చేశారు. పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి సీతారామారావుకు ఎమ్మెల్యే రాజప్ప నామినేషన్ పత్రాలను సోమవారం అందజేశారు. మండలం అచ్చంపేట గ్రామంలోని ఆయన గృహం నుంచి భారీ బైక్ ర్యాలీగా నామినేషన్ వేసేందుకు బయలుదేరారు. సామర్లకోట పట్టణం మీదుగా పెద్దాపురంలోని పార్టీ కారాలయానికి చేరుకొని, అక్కడ నుంచి బయలుదేరి ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ జనసేన పెద్దాపురం ఇంచార్జి కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ల ఉదయభాస్కర్ , బీజేపీ కన్వీనర్ విత్తనాల వెంకట రమణ, రాజప్ప తనయులు నిమ్మకాయల రంగనాగ్లతో కలసి నామినేషన్ కేంద్రంలోనికి వెళ్లి నామినేషన్ను వేశారు. అయితే ఎమ్మెల్యే రాజప్ప తరపున డమ్మీ నామినేషన్గా ఆయన తనయులు రంగనాగ్ మరో సెట్ను దాఖలు చేశారు. కాగా అచ్చంపేట గ్రామంలో ప్రారంభమైన నామినేషన్ ర్యాలీ ఎంతో ఆర్భాటంగా కొనసాగగా దానిలో తెదేపా రాష్ట్ర నాయకులు రాజా సూరిబాబు రాజు, నాయకులు అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్, బలుసు వాసు, వల్లూరి దొరబాబు, గుమ్మళ్ళ రామకృష్ణ, తోటకూర శ్రీనివాస్, కోటి, బందారు సాగర్, అడ్వకేట్ వేమన అశోక్, నియోజకవర్గ పరిధిలోని కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బీ - ఫారం అందుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ధర్మారావు

విశాలాంధ్ర - కాట్రేనికోన : ముమ్మిడివరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలెపు ధర్మారావుకు విజయవాడ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ షర్మిల రెడ్డి బీ ఫారంను ధర్మారావుకు అందించారు. ఇప్పటికే ధర్మారావు ముమ్మిడివరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

హర్షధ్వానాల మధ్య జగ్గిరెడ్డి నామినేషన్

విశాలాంధ్ర - రావులపాలెం : కొత్తపేట నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సోమవారం కొత్తపేట నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి ప్రజలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అభిమానులు భారీగా తరలిరావడంతో రావులపాలెం సెంటర్ నుండి కొత్తపేట వరకు రోడ్డు జనసంద్రంగా మారింది. అభిమానుల హర్షధ్వానాల మధ్య, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే అభ్యర్థిగా చిర్ల జగ్గిరెడ్డి నామినేషన్ దాఖలుచేశారు. ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు చేసినా, కుతంత్రాలు పన్నినా ఈ ఎన్నికలలో ప్రజాశీస్సులతో, జగనన్న అండతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

విశాలాంధ్ర - తాళ్లపూడి : ముస్లిం మైనారిటీలకు మేలు కలిగించిన ప్రభుత్వం టీడీపీయేనని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2019 లో తమ మైనార్టీలకు లభించిన ఆ కాస్త మేలు తప్ప వైకాపా జగన్ ప్రభుత్వంలో పూర్తిగా సంక్షేమాన్ని కోల్పో యామని, రాష్ట్ర టీడీపీ సాధికార సమితి కన్వీనర్ షేక్ శుభాన్ పేర్కొ న్నారు. ఎన్నికల సందర్భంగా అన్ని ప్రాంతాల్లో పర్యటించి ఎన్డీయే ప్రభు త్వం అధికారంలోకి రావాలని, మైనార్టీల తో సమావేశాలు ఏర్పాటు చేసి తెలుపుతున్నామని ఆయన అన్నారు. తాళ్ళపూడి వచ్చిన బృందం మాట్లాడుతూ దోహన్ అనే పథకం గాని, మసీదులు అభివృద్ధి కానీ, ఎన్నో పథకాలు ముస్లిం మైనారిటీలకు టీడీపీ అమలు చేసిందని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వం గద్దె దింపాల్సిన అవసరం ఏర్పడిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైజాగ్ బిజెపి మైనార్టీ సెల్ నాయకులు షేక్ నూర్ భాషా, గుంటూరు బిజెపి కార్యదర్శి సాంబ శివరావు, ఏలూరు జిల్లా మైనార్టీ సంఘ అధ్యక్షులు ఎస్.కె.ఇబ్రహీం, తాళ్ళపూడి మండల బిజేపీ సెల్ నాయకులు కలిశెట్టి సన్యాసి నాయుడు పాల్గొన్నారు.

ఐదోరోజు మూడు సెట్లు నామనేషన్లు

విశాలాంధ్ర-రాజానగరం: మే 13న జరుగనున్న సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలకి సంబంధించి నామనేషన్లు స్వీకరణ కార్యక్రమాలు పటిష్టమైన పోలీసు బందోబస్తు నడుమ ఐదవ రోజు మూడు సెట్ల నామినేషన్లు అందాయని రిటర్నింగ్ అధికారి ఆర్వో ఎ చైత్ర వర్షిణి అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని ఆర్వో కార్యాలయం వద్దకు చేరుకున్న ఎన్డిఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి బత్తుల బల రామకృష్ణ ఒక సెట్, ఆయన సతీమణి బత్తుల వెంకట లక్ష్మి మరోసెట్ నామినేషన్ దాఖలు చేశారు. తొలుత నామినేషన్ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసి ఐదుగురు సభ్యులతో ఆర్వో కార్యాలయానికి చేరుకున్నారు. నామినేషన్ పత్రాలను అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి(ఆర్వో) ఎ చైత్ర వర్షిణి కి అందజేశారు. అలాగే అసెంబ్లీ నియోజకవర్గానికి కట్టా కృష్ణ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని చైత్ర వర్షిణి తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ అబ్దుల్ రెహమాన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరి పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఫారం 12 కలెక్షన్ కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : రిటర్నింగ్ అధికారి, నియోజకవర్గం సబ్ కలెక్టర్, ఆదేశాల మేరకు ఎన్నికల విధులలో పాల్గొంటున్న వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది నుంచి పోస్టల్ బ్యాలెట్ ఫారం-12 దరఖాస్తులకు తహసీల్దార్ కార్యాలయంలో ఫారం-12 కలెక్షన్ సెంటర్ని ఏర్పాటు చేశారని , సదరు ఫారం-12 దరఖాస్తులని పూర్తి చేసి, ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్, ఆధార్, ఓటర్ కార్డు, 2పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్కు అందజేయాలని ఎంఆర్ఓ తెలిపారు.

బెండా కాలువ ఆయకట్టు ఎండి పోతోంది

విశాలాంధ్ర - అల్లవరం : అల్లవరం కొమరగిరిపట్నం నీటి సంఘం పరిధిలో బెండా కెనాల్పై 4వ నెంబర్ కాలువ ఆయకట్టు భూములకు సాగు నీరు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. బెండా కెనాల్ తుమ్మలపల్లి తూముల వద్ద లాకులు వేసిన రైతులకు చుక్క నీరు రాకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. నీటి పారుదల శాఖ అధికారుల పర్యవేక్షణ లేకుండా లాకులను ఎత్తి వేసి మెరక డామును వేశారు. దీనిపై రైతులు నీటి పారుదల శాఖ సిబ్బందికి తెలిపిన స్పందించలేదని రైతులు మండిపడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, వంతుల వారి నీరు ఇచ్చినా కాలువలలో నీరు లేకపోవడం వలన వరి చేలు బీడు బారిపోయి నష్టం జరుగుతోందని తెలుపుతున్నారు. బెండా కెనాల్ పై మెరక డాం వరకే సాగు జరిగింది అని, దిగువున సాగులేదని పూర్తి స్థాయిలో 4వ నెంబర్ కాలువ పై పూర్తి స్థాయిలో నీరు ఇవ్వక పోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళతామని వారు తెలిపారు. నీటి సంఘం పరిధిలో సిబ్బంది పర్యవేక్షణ ఉందా లేదా అని రైతులు వాపోతున్నారు.

చలివేంద్రాల ఏర్పాటునకు దాతలు ముందుకు రావాలి

మున్సిపల్ కమిషనర్ రామారావు

విశాలాంధ్ర - సామర్లకోట : వేసవి ఎండల ఉష్ణోగ్రతల పెరుగుతున్న నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు , పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని సామర్లకోట మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు పిలుపునిచ్చారు. సామర్లకోట పెద్దాపురం రోడ్లో అంబటి సుబ్బన్న ఆయిల్ కంపెనీ వద్ద కీర్తిశేషులు సింగవరపు హరినాధరావు జ్ఞాపకార్థం సింగవరపు సాయిబాబా సోదరులు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం సోమవారం మున్సిపల్ కమిషనర్ రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ రామారావు మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చిన సింగవరపు సాయిబాబా సోదరులను అభినందించారు. పెరుగుతున్న ఎండలకు అనుగుణంగా మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంబటి సుబ్బన్న ఆయిల్ కంపెనీ ప్రతినిధులు సింగవరపు సాయిబాబు, తులసీదర్ రావు, సింగవరపు విస్సు, సాంబశివరావు, సత్యనారాయణ సోదరులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కర్రీ ఆదినారాయణ రెడ్డి, నేతి వీరభద్ర, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కాపుగంటి పైడి రత్నం, కంపెనీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోలాహలంగా భరత్ నామినేషన్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఎంతో అట్టహాసంగా, కోలాహలంగా రాజమండ్రి సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ సోమవారం తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. సోమవారం ఉదయం నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ నుండి వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, నగర వాసులు, అభిమానులతో ర్యాలీగా నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు ఎంపీ భరత్ బయలుదేరారు. కంబాల చెరువు వరకూ ఈ ర్యాలీ కొన సాగగా..అక్కడ నుంచి పాదయాత్రగా దేవీ చౌక్, గోకవరం బస్టాండు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం, మున్సిపల్ కమిషనర్ కార్యాలయం వరకూ వెళ్ళారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు నామినేషన్ పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని మార్గాని సురేష్ బలపరిచారు. అలాగే చదరం కుమారస్వామి బలపరుస్తూ మరొక నామినేషన్ పత్రాన్ని ఎంపీ భరత్ ఆర్వో దినేష్ కుమార్కు అందజేశారు. అభివాదం చేస్తూ బయటకు వచ్చిన ఎంపీ భరత్ను చూసి..'ఎమ్మెల్యే భరతన్న..' అని పార్టీ శ్రేణులు, నగర వాసులు చేసిన నినాదం ఆ పరిసరాలలో మార్మోగింది.

గూడూరి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం ఉదయం రాజమండ్రి తిలక్ రోడ్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలు దేరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని, కలెక్టర్కు మూడు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస నాయుడు, ఎంపీ మార్గాని భరత్ రామ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, ఉభయ రాష్ట్రాల బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు, మాజీ అధ్యక్షులు నందేపు శ్రీను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు అడపా శ్రీహరి, ఎన్నికల పరిశీలకులు రావిపాటి రామచంద్రారావు, వైసీపీ నాయకులు హాజరయ్యారు.

PUBLIC NOTICE

Known to all that applicant **N NAGAMANI,** W/o. Durgarao and Co-Applicant **N BULLI VENKATESH**, S/o Durgarao and **N DURGA RAO,** S/o Venkanna have been sanctioned a Housing Loan by **Repco Home Finance Ltd.,** for Purchase of Plot Loan in All that piece and parcel of land Admeasuring of schedule ,East Godavari District,Rajamahednravarm District Registrar office Area, Rajamahendrvaram Municipal Corporation Area, Rajamahendravarm Municipal 26th ward, Thaditota,Ashoknagaram T.S.No..1939/1B of land divided into the lay out plots by the Rajamahednravarm Municipal council name and style as Brodipeta lay out Scheme, out of the said plots one of the present plot no.299 is an extent of 166.5 square yards of site vide C.S.No.45-11-16, Assessment no.3307, out of in it on Western side Two portions RCC Roof Dabha house and site out of in it on southern side bearing Door no.45-11-16/1,Assessment no.1064010683 of site is an extent of 83-05 square yards of site with RCC Dabha house bounded by:

East	:	Property belongs to karangi satyanarayan	23-0" Feet
South	:	Lay out plan 25-0" Feet width Road	32-6" Feet
West	:	30-0" Feet width Road	23-0" Feet
North	:	Join wall is some extent of this site and karangi krishna	32-6" Feet

Within the above said boundaries which is an extent of 83.05 square yards of site OR 69.43 square meters of site with all easementary rigthsis in favor of **Nimmakayala Nagamani** and the same to mortgaged by **Nimmakayala Nagamani** in favour of **Repco Home Finance ltd.,** Rajahmundry Branch to avail Housing loan for Composite Loan of Rs.25,00,000/- anybody having interest or claims over the property shall intimate to us with in 7 days from the date of this publication inwriting.

P MURALI KRISHNA, Advocate
Office : D No.10-9-15, Opp Post Office, Gandhi Nagar, Kovvur, E.G Dist.

మానవాళి దోపిడీ విముక్తికి మార్గాన్ని చూపిన లెనిన్

విశాలాంధ్ర-ఏలూరు: ప్రపంచ మానవాళి దోపిడీ విముక్తికి సోషలిజమే మార్గమని చాటి చెప్పిన విఐ లెనిన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.కిషోర్ కొనియాడారు. సోమవారం ఉదయం లెనిన్ జయంతి సందర్భంగా సి.పి.ఎం జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.

సిపిఎం ఆఫీస్ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కిషోర్ మాట్లాడుతూ ప్రపంచంలో దోపిడీ నుండి మానవులకు విముక్తి కలిగించేది సోషలిజం కమ్యూనిజం మాత్రమేనని దాన్ని ఆచరణలో నిరూపించింది లెనిన్ అని కొనియాడారు. ప్రపంచ చరిత్రను పరిశీలించి, పరిశోధించి మానవాళి దోపిడీ విముక్తికి మార్గాన్ని కార్ల్ మార్క్స్ వెతికితే, దాన్ని ఆచరణలో తీసుకొచ్చింది లెనిన్ అని అన్నారు. స్వాతంత్ర భారతదేశానికి ప్రారంభంలో సోషలిస్ట్ రష్యా (లెనిన్) ప్రభుత్వం చాలా సహకారం అందించిందని తెలిపారు. భారత దేశంలో కూడా సోషలిస్టు వ్యవస్థ కోసం సిపిఎం, కమ్యూనిస్టు పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బి. జగన్నాథరావు, మీసాల సత్యం, గనిగంటి కోటేశ్వరరావు, బి. త్రినాథ్, వి. ఠాగూర్, ఎం. సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ ఎస్ స్పెషల్ స్కూలులో వారోత్సవాలు

విశాలాంధ్ర-కాళ్ళ : మండలంలోని పెదఅమిరం ఎంపీపీ ఎస్ స్పెషల్ స్కూల్లో వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బాలలు ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం బేబీ రామరాజు మాట్లాడుతూ పిల్లలు ఉన్న సృజనాత్మకతను, వారి సామర్థ్యాన్ని గుర్తించడానికి ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు గుడె సుబ్బారావు రచించిన విద్యార్థి నేస్తం, మన బడి పిల్లల పత్రికలను ప్రారంభించారు. ఈ వార్షిక పత్రికలో స్వీయ రచనలు ఉంటాయని తెలియజేశారు.. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని సునీత విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలయంలో కూటమి అభ్యర్థి పూజలు

విశాలాంధ్ర-లింగపాలెం: చింతలపూడి నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సొంగ రోషన్ కుమార్ రంగాపురం సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం పూజలు నిర్వహించి ర్యాలీగా బయలుదేరి నామినేషన్ వేసేందుకు చింతలపూడి వెళ్లారు. ఆలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గంట మురళి, జగ్గవరపు ముత్తారెడ్డి, మోరంపూడి మల్లికార్జునరావు, గరిమెళ్ళ చలపతి, ముసునూరు రాము, నందిగాం బాబి తదితర నాయకులతో పాటు జనసేన,బి.జె.పినాయకులు పాల్గొన్నారు. రంగాపురం నుంచి వేల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు మోటార్ సైకిళ్లు, కార్లు, ఆటోలుతో చింతలపూడికి ర్యాలీగా వెళ్లారు.

వైసీపీ నుండి టీడీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర-నూజివీడు టౌన్: నూజివీడు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇంటి వద్ద టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో నూజివీడు నియోజకవర్గంలోని వైసిపి పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, వైసిపి ముఖ్య నాయకులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ వైసిపి అరాచకాలను చూడలేక వైసిపి నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. నూజివీడు నియోజకవర్గంలో పార్థసారధి విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలని రాబోయే టిడిపి ప్రభుత్వంలో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రైవేటు పాఠశాలలదే హవా

విశాలాంధ్ర - కలిదిండి: పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో ప్రైవేట్ పాఠశాలలు తమ హవాను కొనసాగించాయి. కలిదిండి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు తమ హవా కొనసాగించారు.

600 మార్కులకు అస్మా బేగం 570, పవన్ శ్రీధర్ 561 మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్వి రామారావు, ప్రిన్సిపాల్ కే. పాండు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కోరుకొల్లు కె జి ఆర్, మూలలంక అను స్కూల్, కలిదిండి కె ఈ ఎం పాఠశాలలు నూరు శాతం సాధించగా, కలిదిండి శశి హైస్కూల్ 94 శాతం, కోరుకొల్లు క్రాంతి హైస్కూల్ 88 శాతం ఉత్తీర్ణతను సాధించారు .

ప్రభుత్వ పాఠశాలలో 65 శాతం ఉత్తీర్ణత

ప్రభుత్వ పాఠశాలలో 65 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ పి. ప్రభాకర్ తెలిపారు. మండలంలో 576 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 403 మంది పాసైనట్లు తెలిపారు.

మాంటిస్సోరి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - తణుకు : తాజాగా విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచారు.

సి హెచ్ జయ కిరణ్ 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచారు. వి. గీతిక, జి ప్రదీప్ రాజు 592 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. జి. కావ్యనాగశ్రీ 588 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా స్కూల్ టాపర్‌గా నిలిచిన సిహెచ్ జై కిరణ్ కి స్కూల్ యాజమాన్యం రూ.37,500 నగదు బహుమతిని అందించి ప్రోత్సహించారు. స్కూల్ డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు మాట్లాడుతూ విద్యతో పాటుగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడేలా అన్ని వసతులను అందుబాటులో ఉంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసాగా మాంటిస్సోరి స్కూల్ నిలుస్తుందన్నారు.

పది ఫలితాలలో బాలికలదే పై చేయి

విశాలాంధ్ర - పెంటపాడు : పెంటపాడు మండల జిల్లా పరిషత్ ఎయిడెడ్ పాఠశాలలు 10, ప్రయివేట్ (అన్ ఎయిడెడ్) పాఠశాలలు 4 ఉన్నాయి. ప్రభుత్వ మొత్తం బాలురు 248, బాలికలు 288, మొత్తం విద్యార్థులు 536 ఉన్నారు. 75% ఉత్తీర్ణత సాధించారు. జడ్పీహెచ్ఎస్ దర్శిపర్రులో పి.నిఖిల నాగశ్రీ 580 , జడ్పీహెచ్ఎస్ మీనవల్లూరు 572 మార్కులతో కె.మనోహర్ జడ్పీహెచ్ఎస్ అలంపురం 570 మార్కులతో టి.యశ్వంత్ సాధించారు.

అన్ ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల్లో 98% ఉత్తీర్ణత సాధించారు. ఇందులో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 588 మార్కులతో వి. వాసంతి, టిబిఆర్ పాఠశాల విద్యార్థిని 580 మార్కులతో, హర్ష చైతన్య, సెంట్ మేరీస్ ప్రత్తిపాడు 574 మార్కులతో ఏ.జెరూష, రవితేజ ఈఎం పాఠశాల పెంటపాడు 530 మార్కులతో కె.మనీ వర్ధిన, అత్యధిక మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు ఎం.శ్రీనివాస్, పీవీ రామకృష్ణ వారి తల్లిదండ్రుల సమక్షంలో ఎంఈఓ కార్యాలయంలో స్వీట్లు తినిపించి భవిష్యత్తులో ఎంతో ఉన్నత స్థానానికి చేరుకోవాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

విశాలాంధ్ర-ఏలూరు: బాలాజీ నగర్ శ్రీచైతన్య స్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిందని ప్రిన్సిపాల్ మంత్రి సత్య నారాయణ తెలిపారు. టౌన్ ఫస్ట్ పి.తేజశ్రీ నగరంలో 595 మార్కులతో ప్రథమ స్థానం సాధించిందని తెలిపారు.

ఎన్.దీపక్ 586 మార్కులతో ద్వితీయ స్థానం, ఎం.సురేంద్ర 583 తృతీయ స్థానం సాధించారన్నారు. శ్రీ చైతన్య 98 శాతం ఉత్తీర్ణత సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన సభను ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఏజీఎం పార్థసారధి, ఆర్.ఐ ఉదయ భాస్కర్, డీన్ సుధాకర్ విద్యార్థులను ప్రశంసించారు. మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ కష్టానికి తగిన ఫలితం వస్తుందనడానికి ఇది ఒక నిదర్శనం అంటూ విద్యార్థులను అభినందించారు. ఈ విజయం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయేతర సిబ్బందిదన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో 76శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర - పాలకోడేరు : గత నెలలో జరిగిన పదోతరగతి పబ్లిక్ పరీక్షలలో పాలకోడేరు మండలంలో 76శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి1 పెనుమత్స వెంకట శివ నాగరాజు తెలిపారు. మొత్తంమండల వ్యాప్తంగా 640 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా 489 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరిలో 320 మంది బాలురకు 233మంది ఉత్తీర్ణత సాధించినట్లు, 320 మంది బాలికలకు 256 మంది ఉత్తీర్ణత సాధించినట్లుతెలిపారు. శృంగ వృక్షం హై స్కూల్‌కి చెందిన ఎం. జస్వంత్ 579 మార్కులతో మండలంలో మొదటి స్థానం సాధించినట్లు తెలిపారు. స్కూల్ పరంగా గరగపర్రు హై స్కూల్ విద్యార్థులు 77శాతం, కోరుకొల్లు హై స్కూల్ విద్యార్థులు 36శాతం, మొగల్లు స్కూల్ విద్యార్థులు 63శాతం, వేండ్ర స్కూల్ విద్యార్థులు 87శాతం, పాలకోడేరుస్కూల్ విద్యార్థులు 86శాతం, గొల్లలకోడేరు స్కూల్ విద్యార్థులు 86శాతం, కుమ్మదపల్లి స్కూల్ విద్యార్థులు 62 శాతం విస్సా కోడేరు స్కూల్ విద్యార్థులు 66శాతం, గోరగనమూడి స్కూల్ విద్యార్థులు నూరు శాతం, పెన్నాడ స్కూల్ విద్యార్థులు 68శాతం, శృంగ వృక్షం స్కూల్ విద్యార్థులు 66శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

విశ్వకవి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -భీమవరం: పదవ తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని విశ్వకవి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ అట్లూరి రఘు తెలిపారు. సోమవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ 585 మార్కులతో కె.దుర్గాశ్రీఅక్షయ్ స్కూల్ ప్రథమ స్థానంలోనూ, 583 మార్కులతో ఎం.అక్షయ్, 578 మార్కులతో జి.భార్గవసాయి ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారని ఆయన వివరించారు. 36 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు పొందారని, 13 మంది విద్యార్థులు గణితంలో వందకు వంద మార్కులు పొందారని తమ సిబ్బంది మిష్టి కృషితో అత్యుత్తమ ఫలితాలు సాధించామని ఆయన తెలిపారు.

పెదతాడేపల్లి గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం రూరల్ : పదవతరగతి పరీక్షా ఫలితాల్లో పెదతాడేపల్లిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ బి.రాజారావు సోమవారం తెలిపారు. గురుకుల పాఠశాల నుంచి 82 మంది విద్యార్థులు హాజరుకాగా పరీక్షా ఫలితాల్లో మొత్తం 82 మంది విద్యార్థులు విజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు.

28 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని తెలిపారు. వారిలో బర్రే ప్రకాష్ 578 మార్కులతో ప్రథమస్థానంలో నిలిచారన్నారు. టేకు కుమార్ శ్రీసత్య సాయి 576 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. బందెల శశిధర్ 500 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా సమన్వయ కర్త ఎస్.భారతి, ప్రిన్సిపల్ రాజారావు, ఉపాధ్యాయులు. తోటి విద్యార్థులు, సిబ్బంది అభినందించారు.

పది ఫలితాలలో చైతన్య విద్యార్థుల విజయ దుందుభి

విశాలాంధ్ర-ఏలూరు: 2024 మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక శాంతినగర్ విద్యార్థులు అత్యధిక మార్కులతో తమ సత్తా చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.శివకుమారి తెలిపారు. చి.జోయల్ జైన్, టి సుష్మ, ఎస్ మహిమ 594/600 లతో ప్రథమ స్థానంలో నిలవగా, కే.ప్రణతి593, హాజరా ముధస్సర్592, జి.జయశ్రీ 592లతో పాటు 29 మంది విద్యార్థులు 580/600 పైగా మార్కులు సాధించడంతోపాటు ,100శాతం ఉత్తీర్ణతను సాధించిన సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం ఎస్.పార్థసారథి, రీజినల్ ఇంచార్జ్ సిహెచ్. ఉదయభాస్కర్, అకడమిక్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, అకడమిక్ డీన్ జె. సంజీవ్ కుమార్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపేందుకు శ్రీచైతన్య ఎల్లప్పుడూ ముందుంటుందని, విద్యార్థులను తీర్చిదిద్దుటలో మరింత బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

పదవ తరగతి ఫలితాలలో ఎండిఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : 2024 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలో సరిపల్లి గ్రామంలో ఉన్న ఎం.వి.ఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ఉత్తీర్ణత సాధించారని పాఠశాల కరస్పాండెంట్ కె. రవి మహేష్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు మద్దు. జీవన సాయి శ్రీ 600 మార్కులకు 588 మార్కులు, మెట్ట నాగ లోహిత్ వెంకట స్వామి, 584 మార్కులు, దోరేపల్లి. అలేఖ్య 581 మార్కులు, అడపా. సత్య శ్రీ 580 మార్కులు, కరెడ్ల. యశ్వంత్ గుణశేఖర్ 580 మార్కులు, ఆనెం హరి సత్య రాంప్రసాద్ 578 మార్కులు,తాడేపల్లి. మహేంద్ర 578 మార్కులు,టెక్కెం. సోమసాయి గణేష్ 577 మార్కులు, అబ్బు.సాహితీ చంద్ర 577 మార్కులు, ఉద్దండం పూజిత 575మార్కులు, మారం. శ్రీజ ప్రవల్లిక 574 మార్కులు, మన్యం చరణ్ 574 మార్కులు, వల్లాల. అన్విత వెంకట సాయి చరిష్మా 572 మార్కులు, నాగదేసి. సంతోష్ 571 మార్కులు సాధించినట్టు రవి మహేష్ పేర్కొన్నారు. తమ పాఠశాలలోపదవ తరగతి విద్యను అభ్యసించిన 84 మంది విద్యార్థినీ విద్యార్థులు అందరూ మంచి ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. విద్యార్థులకు విద్యను అందించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

స్వేచ్ఛ కోసం ఓటేద్దాం... కూటమిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర-తణుకు : ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సతీమణి ఆరిమిల్లి కృష్ణ తులసి అన్నారు. ప్రజలంతా భయభ్రాంతులతో బతుకుతున్నారని, నోరు విప్పితే పింఛన్లు పోతాయని భయపడుతున్నారని ఆమె వివరించారు. సోమవారం పట్టణంలోని ఒకటవ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ దగ్గర ఆమె ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమికి మద్దతు ఇవ్వాలని ఇంటింటికి వెళ్లి కోరారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి అయినంపూడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి రోషన్ కుమార్ నామినేషన్

విశాలాంధ్ర-చింతలపూడి: చింతలపూడి నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలుకు పెద్ద ఎత్తున్న జనం తరలి రావటంతో చింతలపూడి జనసందోహంతో నిండి పోయింది.

జంగారెడ్డిగూడెం మద్ది ఆంజనేయస్వామి గుడివద్ద పూజలు చేసి ప్రారంభించి రంగాపురంలో శ్రీసత్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగాపురం సెంటర్ వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరారు. ద్విచక్ర వాహనాలపై యువత కేరింతలు కొడుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రచార రథంపై అందరికీ అభివాదం చేస్తూ ర్యాలీ సాగింది. సుమారుగా 40 ట్రాక్టర్లు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం చింతలపూడి జిబిజి రోడ్డు వద్ద గజమాలతో స్వాగతం పలికారు. చింతలపూడి నియోజకవర్గం ఎన్నికల అధికారి కార్యాలయం 68 వద్దకు చేరుకొని, ఆర్వో అధ్యయ్యకి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, బీసీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శేషు, జనసేన నియోజకవర్గం కన్వీనర్ మేక ఈశ్వరయ్య, జనసేన మండల అధ్యక్షులు చిదారల మధుబాబు, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దెందులూరు ఎమ్మార్వో కార్యాలయంలో చింతమనేని ప్రభాకర్ నామినేషన్

విశాలాంధ్ర-దెందులూరు: దెందులూరు నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా చింతమనేని ప్రభాకర్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం చింతమనేని ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులతో దెందులూరు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశానన్నారు.

నియోజకవర్గం నలుమూలల నుంచి ఎంతో అభిమానంతో వేలాదిగా తరలి వచ్చిన ప్రతి ఒక్క టీడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. మీ అందరి ఆశీస్సులతో మంచి విజయం సాధించి దెందులూరు ఎమ్మెల్యేగా మూడోసారి అసెంబ్లీలోకి అడుగుపెట్టబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

ఏలూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మహేష్ యాదవ్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా టిడిపి నుండి పుట్టా మహేష్ యాదవ్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా ఏలూరు పాత బస్టాండ్ వద్దకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..

అనంతరం జనసేన, తెలుగుదేశం, బిజేపీ పార్టీల మహిళలు వారికి హారతులిచ్చారు.. ఉమ్మడి పార్టీల నాయకులు పెద్ద ఎత్తున చేరుకుని భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికారు.. అనంతరం పాత బస్టాండ్ వద్ద నుండి భారీ ర్యాలీగా బయలుదేరారు.. కూటమికి మద్దతుగా ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, పోలవరం కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు, బిజెపి నాయకులు అంబికా కృష్ణ,మాలతీ రాణి, మాజీ ఊడ చైర్మెన్ టిడిపి నాయకులు మధ్యాహ్నపు బలరాం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో జనసేన, తెలుగుదేశం, బిజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అశేష ప్రజానీకం పాల్గొన్నారు.

బి.ఎస్.పి. అభ్యర్థిగా నేతల రమేష్ బాబు

విశాలాంధ్ర-దెందులూరు: దెందులూరు నియోజకవర్గ బీఎస్పీ ఎంఎల్ఏ అభ్యర్థిగా నేతల రమేష్ బాబు నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం ఏలూరు పాత బస్టాండ్ వద్ద గల బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం దెందులూరు మండలం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్యకి నామినేషన్ పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఏలూరు ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ ఎన్ఏడి పాల్, ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి అందుగల రతన్ కాంత్, నేతల నిర్మలా దేవి, బీఎస్పీ దెందులూరు నియోజకవర్గ అధ్యక్షుడు కర్రే అంబేద్కర్, మేడిశెట్టి గిరిబాబు, భూపతి అప్పారావు, బీ లక్ష్మీ పతి, ఎల్ఐసి శేఖర్, ఎన్ కో రమేష్, జయకర్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మిడి నాయకర్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-నరసాపురం: భారీ జన సందోహంతో జనసేన కూటమి ఎంఎల్ ఏ అభ్యర్థిగా బొమ్మిడి నాయకర్ సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా మొగల్తూరు మండలం ముత్యలపల్లి గ్రామంలో వెలసిన బండి ముత్యాలమ్మ ను సతీ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని జనసేన పార్టీ ఆఫీసు నుంచి జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలతో భారీ ర్యాలీగా మునుపెన్నడూ చూడని జన సందోహం తో ఆర్డిఓ ఆఫీస్ కు చేరుకున్నారు.

మాజీ శాసనమండలి చైర్మన్ ఎంఏ షరీఫ్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు, పోత్తూరి రామరాజు,మేకల సతీష్ చేతుల మీదుగా నాయకర్ నామినేషన్ దాఖలు చేశారు.

బి ఫారం అందుకున్న కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర-నరసాపురం: నరసాపురం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కానూరి ఉదయ భాస్కర్ కృష్ణ ప్రసాద్ అలియాస్ బుజ్జి ఫారం బి. అందుకున్నారు. నంద్యాల గాజులపల్లిలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి చేతుల మీదుగా ఉదయభాస్కర కృష్ణ ప్రసాద్ అలియాస్ బుజ్జి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ అందుకున్నారు.

మరోసారి గెలిపించండి. మీ రుణం తీర్చుకుంటాను

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర- పోడూరు: పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు తనను ఎమ్మెల్యేగా గెలిపించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించారని, తిరిగి మరలా గెలిపిస్తే మీ రుణం తీర్చుకుంటానని పాలకొల్లు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మల రామా నాయుడు అన్నారు. మండలంలోని పెనుమదంలో సోమవారం పెదపేట బందారు వారి చెరువు ఆనపకాయలు దిబ్బ తదితర ప్రాంతాలలో రామానాయుడు టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు.

ఆయా ప్రాంతాల్లోని మహిళలు, అభిమానులు రామానాయుడును సాదరంగా స్వాగతించి పూలమాలలతో ముంచెత్తారు. అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చారు. మండల టిడిపి నాయకులు దేవరపు దొరబాబు, కొల్లు రామారావు, కడలి ఆంజనేయులు, ఆళ్ల బుజ్జి, తంగెళ్ల సత్యనారాయణ, బొక్క సత్యనారాయణ ,బోసుపాముల నాగరాజు, జక్కంశెట్టి నాగరాజు, నామవరపు రవి, జన సైనికులు మానేపల్లి శ్రీధర్, కొరకుటి హరి, తదితర టిడిపి, జనసేన నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

దూలం నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎంఎల్ఏ దూలం నాగేశ్వరరావు అన్నారు. నామినేషన్ వేయనున్న సందర్భంగా ఏలూరు రోడ్డులో వున్న పార్టీ కార్యాలయం నుండి అభిమానులు, కార్యకర్తలు, నాయకులతో బైక్, కార్ల ర్యాలీగా నామినేషన్ వేయడానికి బయలుదేరారు. ఎంఎల్ఏ దూలం నాగేశ్వరరావు కు ర్యాలీలో అడుగడుగునా ప్రజలు జననీరాజనం పలికారు.

ఈర్యాలీలో పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచిన ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ, ఎంపీ కోటగిరి శ్రీధర్,ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కైకలూరు ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో చెబోయన వీర్రాజు,గుమ్మడి వెకటేశ్వరరావు,బీవీ రావు,తది తరులు పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షల్లో ముదినేపల్లి విద్యార్థులు జయకేతనం

విశాలాంధ్ర - ముదినేపల్లి : పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ముదినేపల్లి విద్యార్థులు జయకేతనం ఎగరవేశారు. మండలంలోని ఇండోసాక్సన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన కాగిత ఈశ్వర్ శరణ్ తేజ 600 మార్కులకు గాను 588 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచాడు.

వదాలి జడ్పీ స్కూలుకు చెందిన పి. విక్షిత 583 మార్కులతో ద్వితీయ స్థానం, అదే స్కూలుకు చెందిన బోడ సుష్మ 582 మార్కులు సాధించి మండలంలో తృతీయ స్థానంలో నిలిచారు. ముదినేపల్లి జడ్పీ స్కూల్లో 71 శాతం, పెదపాలపర్రు 64శాతం, గురజ 70శాతం, అల్లూరు 74శాతం , చిగురుకోట 56శాతం, వదాలి 62 శాతం, ప్రైవేటు పాఠశాలల్లో ఇండోసాక్సన్, సహాయమాత , ఎ లిటిల్ ఫ్లవర్ ద లీడర్ ముదినేపల్లి బ్రాంచ్, గౌతమ్ స్కూల్, ప్రగతి స్కూల్ 100శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించగా లిటిల్ ఫ్లవర్ స్కూలు 99 శాతం, ఎ లిటిల్ ఫ్లవర్ ద లీడర్ పెనుమల్లి బ్రాంచి 97శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఓ నరేష్ కుమార్ తెలిపారు.

పోడూరు మండలంలో 72శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర -పోడూరు: సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పోడూరు మండలం లో 72 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండల వ్యాప్తంగా 521 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 375 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. మండలం మొత్తం ఉత్తీర్ణత శాతం 72 కాగా ఇంగ్లీషు మీడియం విద్యార్థులు 83 శాతం మంది ఉత్తీర్ణులు కాగా తెలుగు మీడియం నందు 60 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలో కొమ్ము చిక్కాల జెడ్పీ హైస్కూల్ కు చెందిన ఐ.మోక్షిత 587 మార్కులతో ప్రథమ స్థానం పొందగా ద్వితీయ స్థానం పోడూరు హరిక ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి కేత తారక్ శివ నాగ అంజన్ 572 మార్కులతోను, తృతీయ స్థానం హరిక ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి కుక్కల శ్రీకర్ కృష్ణ 571 మార్కులతో సాధించారని ఎంఇవోలు జి వినయ్ కుమార్, సూర్యనారాయణ తెలిపారు.

పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని ఉమ్మడి కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని దువ్వెల సృజన పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దారం సత్తిరాజు ఇంటి వద్ద కాంగ్రెస్, సిపిఐ సిపిఎం నాయకులతో, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి పోలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కొనసాగుతున్న తెల్లం బాలరాజు ఎటువంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. ఏజెన్సీ ముఖ ద్వారమైన కొయ్యలగూడేన్ని అభివృద్ధి చేయలేకపోయారని దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన కొనసాగించినప్పుడు కొయ్యలగూడెంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెందిందని రాజశేఖర్ రెడ్డి తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 30 పడకల ఆసుపత్రి మూడు పడకల ఆసుపత్రిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జమ్మి. శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి శుక్లబోయిన.రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నాలుగవ రోజు నామినేషన్లు నిల్

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: నాల్గవ రోజు నామినేషన్లు ఎవరు దాఖలు చేసుకోలేదని రెవిన్యూ డివిజనల్ అధికారి, రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాలయం ఛాంబరులో నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఎవరు నామినేషన్ దాఖలు చేసుకోలేదని ఆర్వో తెలిపారు. ఈనెల 18 వ తేదీ నుండి ప్రారంభమైన సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి ఇప్పటివరకు ముగ్గురు అభ్యర్థులు ఒక్కొక్కటి చొప్పున నామినేషన్లు దాఖలు అయ్యాయని ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య పేర్కొన్నారు.

పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర -భీమవరం: నాల్గవ రోజు నామినేషన్ల ప్రక్రియలో భాగంగా సోమవారం నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున మన్నే లీల రామ్ నరేంద్ర ఒక సెట్ నామినేషన్ పత్రాలను నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ కు అందచేశారు.



జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో పాలకొల్లు నియోజకవర్గానికి ఒక అభ్యర్థి, తణుకు నియోజకవర్గానికి ఇద్దరు అభ్యర్థులు, ఆచంట నియోజకవర్గానికి ఒక అభ్యర్థి, ఉండి నియోజవర్గానికి ముగ్గురు అభ్యర్థులు, భీమవరం నియోజవర్గానికి ఇద్దరు అభ్యర్థులు, నరసాపురం నియోజవర్గానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు.నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైననాటి నుండి నర్సాపురం పార్లమెంటు నియోజకవర్గానికి ఈరోజుతో కలిపి మొత్తం ఏడుగురు అభ్యర్థులు తొమ్మిది సెట్లు నామినేషన్లను దాఖలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత గురువారం నుండి సోమవారం వరకు 37 మంది అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల రిటర్నింగు అధికారుల వద్ద నామినేషన్లను దాఖలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు.

వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేదు : ఎంపీడీఓ

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : వేసవి కాలంలో మండలంలోని ప్రజలకు త్రాగు నీటికి ఇబ్బంది లేదని ఎంపీడీవో నారాయణ తెలిపారు. మండల కార్యాలయంలో ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో త్రాగునీటిపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాగులపల్లి రక్షిత మంచినీటి పథకంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో వేసవికి సరిపడా నీరు నిల్వ ఉందని మండల ప్రజలకు త్రాగునీరు అందించేందుకు ఇటువంటి ఇబ్బందులు లేవని ఆర్డబ్ల్యుఎస్ అధికారులు తెలిపారు.

పది ఫలితాల్లో విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థ పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిందని సంస్థ ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ ఒక ప్రకటనలో తెలియజేసారు. సోమవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో 500 మార్కులు పైగా ఆరుగురికి, 450 మార్కులు పైగా 15 మందికి, 400 పైగా 13 మంది విద్యార్థులు సాధించారని తెలియజేశారు. 560 మార్కులతో కూరాడ అకుల కుమారి స్కూల్ ఫస్ట్‌గా నిలిచారన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను, పిల్లలను తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు.

విశాలాంధ్ర-దేవరపల్లి: ఎస్ఎస్‌సి 2023-24 ఫలితాలలో దేవరపల్లి భాష్యం స్కూలుకు చెందిన అంబటి రేవంత్ 600 మార్కులకు 594 మార్కులు సాధించి దేవరపల్లి మండల ఫస్ట్ సాధించాడు.పి నిహాల్ దీప్ 591, ఎస్ దుర్గా మల్లేష్ 588, ఎ. భానుశ్రీ 585, పి. పావనశ్రేయ 582, ఎస్. నాగ పూజిత్ 582 మార్కులు సాధించారు. 60మంది విద్యార్థులు పరిక్షకు హాజరుకాగా నూరు శాతం ఉత్తీర్ణతతో, 59మంది విద్యార్థులు ప్రథమ శ్రేణి సాధించారు. 580 ఆపైగా మార్కులు ఆరుగురు విద్యార్థులు సాధించగా, 500 ఆపైగా మార్కులు ముప్పై ఆరుమంది సాధిం చారు. ప్రతిభ కనబరచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను భాష్యం స్కూల్ జోనల్ ఇంచార్జి జి. ఎస్. సత్యనారయణ, భాష్యం ప్రిన్సిపాల్. పేంయ్య నాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షబానా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

విశాలాంధ్ర-దేవరపల్లి: సింగులూరి తేజ వెంకట నాగ సాయి జ్యోతి592 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానాన్ని సాధించారు .84 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరుకాగా 550కు పైగా మార్కుల 32 మంది 500 కు పైగా మార్కులు 57 మంది సాధించి విజయకేతనాన్ని ఎగురవేశారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కిషోర్ విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఉన్నతమైన ప్రమాణాలతో విద్యను బోధించడమే శ్రీ చైతన్య యొక్క గొప్పతనం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్. ఐ ఉదయభాస్కర్ , పార్థసారధి కోఆర్డినేటర్ కిరణ్ పాండే శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : వివిఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ప్రతిపని కనబరిచారు. సోమవారం విడుదలైన రిజల్ట్స్‌లో 581 మార్కులతో ఎస్ నవదీప్ ప్రథమ స్థానం రాగా, 580 మార్కులతో ఓవి ధరణి రెండో స్థానం నిలవగా, 574 మార్కులతో ఎస్ రంజన మూడవ స్థానం సాధించినట్లు వివిఎస్ విద్యాసంస్థల అధినేత అనిశెట్టి కృష్ణారెడ్డి తెలిపారు. మంచి విద్యను అందించేందుకు మెరుగైన ఉపాధ్యాయులతో పాఠశాలలో ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన పదవతరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక ఆదిత్య స్కూల్, కామనగరువు విద్యార్థులు అత్యధిక మార్కులతో అమలాపురం రూరల్ మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. అల్లంపాటి సిరి సాత్విక 591 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించింది. పలచోళ్ళ భార్గవ గణేష్ 590 మార్కులు, గరిమెళ్ళ విరాజిత 589 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. 120 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 36 మంది విద్యార్థులు 570 మార్కులపైన సాధించారు. దాదాపు 96 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించారు. స్కూలు ఏవరేజ్ 90.5 మార్కులతో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. లెక్కలు, సోషల్‌లో 100 మార్కులకు 100 మార్కులు సుమారు 20 మంది సాధిం చారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఛైర్మన్ ఎన్ శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్ శృతిరెడ్డి, కాలేజ్ ప్రిన్సిపాల్ చలపతి రావు, స్కూల్ ప్రిన్సిపాల్ రామ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి సుధాలు విద్యార్థులను అభినందించారు.

విశాలాంధ్ర - సామర్లకోట : కాకినాడ సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వివేకానంద విద్యాసంస్థల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. కాకినాడలోని ఇంద్రపాలెం, మధురానగర్ బ్రాంచీలతో పాటు రాయవరం, సామర్లకోట బ్రాంచ్‌ల విద్యార్థులు పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయిని పాఠశాల సెక్రటరీ, కరెస్పాండెట్ బిఏఎస్ సరోజినీ వెల్లడించారు. తమ విద్యాసంస్థల నుంచి పరీక్షలకు హాజరైన ప్రతి ఇద్దరు విద్యార్థులలో ఒకరు 500 పైగా మార్కులు సాధించారన్నారు. అలాగే పలువురు విద్యార్థులు గణితం సైన్స్ సోషల్ సబ్జెక్టులలో నూరు శాతం మార్కులు పొందారన్నారు. కర్రి హర్షిత దుర్గ వరలక్ష్మి 583, గుత్తుల భానుశ్రీ 578, పిట్టా శ్రీలత 577, చల్లంగి యశస్వినీ 576 మార్కులతో విద్యాసంస్థల టాపర్గా నిలిచారన్నారు. అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులను, వారికి తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో మొదటి ర్యాంకుతో శ్రీ హర్షవర్ధన్ సత్తా చాటింది. సీతానగరం మండలంలోని 7 ప్రవేటు, 7 ప్రభుత్వ పాఠశాలలో నుంచి 705 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 593 మంది ఉత్తీర్ణత సాధించి 84 శాతంగా నమోదు అయ్యింది. దీనిలో ప్రయివేటు పాంశాలల నుండి 259 కి 258 మంది ఉత్తీర్ణత సాధించి 99.6 శాతం అలాగే ప్రభుత్వ పాఠశాలల నుండి 446 కి 335 మంది ఉత్తీర్ణత సాధించి 79.5 శాతం సాధించారు. దీనిలో రఘుదేవపురం గ్రామానికి చెందిన శ్రీ హర్షవర్ధన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థిని జి వి యశస్విని నాగ ప్రదిప్తి 600/588 సాధించి మండలం మొదటి స్థానంలో నిలిచింది. రఘుదేవపురం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు చెందిన పెందుర్తి అనుషా 586, కాటవరం శ్రీ మహతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల నాగ సూర్య హర్షా, ప్రణవి స్ఫూర్తి, సాయి వైష్ణవి 586 మార్కులతో రెండవ స్థానంలో నలుగురు విద్యార్థులు నిలిచారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో రాజమహేంద్రవరం లోని తమ తిరుమల ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలియజేశారు. కె. రఘువీర్ 595 మార్కులు, కె. సుప్రియ 595 మార్కులు, ఎ.పి.ఆర్. సాయి శ్రీలత, బి. లలిత రాణి, కె. సత్య భాస్కర్ 594 మార్కులు, టి. ప్రీతి శరణ్య, యమ్. ఇబ్రహీమ్ 593 మార్కులు, కె. ఆశ్రిత, యమ్.వి.ఎల్.ఎ. వాత్సల్య, యమ్. గ్రీష్మశ్రీ, బి.యు. ప్రసాద్, పి. శ్రీతుల్య, జె.వి.ఎన్. సత్య సాయి దత్త, వై. తేజశ్వి, యస్. రంజిత్ కుమార్ 592 మార్కులు, వై. కృష్ణ చైతన్య, ఎల్. వైష్ణవి, సిహెచ్. లోక్ ప్రకాష్, యస్. వి.యస్. శ్రీధర్, డి. చిన్మయి 591 మార్కులు సాధించారని 590 పైన 34 మంది విద్యార్థులు, 580 పైన 223 మంది విద్యార్థులు, 570 పైన 451 మంది విద్యార్థులు, 560 పైన 642 మంది విద్యార్థులు, 550 పైన 779 మంది విద్యార్థులు, 500 పైన 1108 మంది విద్యార్థులు సాధించారని ,100% ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలియజేశారు.

విశాలాంధ్ర - కాజులూరు : పదో తరగతి పరీక్షా ఫలితాలలో కాజులూరు మండలంలో సగటున 95 శాతం విద్యార్థులు ఉతీర్ణత సాధించగా మంజేరు జెడ్పీహైస్కూల్లో నూరు శాతం ఉతీర్ణ సాదించినట్టు మండల విద్యాశాఖాధికారి వివేకానంద తెలిపారు. గొల్లపాలెం జెడ్పీ హైస్కూల్కు చెందిన విద్యార్థిని అణసూరి జయశ్రావని 571/600 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలువగా, కాజులూరు జెడ్పీ హైస్కూల్కు చెందిన విద్యార్థిని కోన ఉమాలలితాంబిక 570/600 మార్కులతో ద్వితీయ స్థానంలో ఉతీర్ణత సాధించిందన్నారు. వివేకానంద తెలిపారు.వారిని పలువురు అభినందించారు.

దొమ్మేరులో ఇంటింటికి తెలుగుదేశం

విశాలాంధ్ర - కొవ్వూరు రూరల్: కొవ్వూరు నియోజకవర్గం, కొవ్వూరు మండలం లోని దొమ్మేరు గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం, బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బాబు సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ ఎన్నికల ప్రచార నిర్వహించారు. పాల్గొన్న టీడీపీ-బీజేపీ-జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు గారి సతీమణి ముప్పిడి సుజాత గారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానున్నదని, తెలుగుదేశం పార్టీని మరింత విజయానికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కలగర సుబ్బారావు, గారపాటి రామకృష్ణ, కలగర శ్రీనివాస్ టీడీపీ,బీజేపీ,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కాంగ్రెస్ అభ్యర్థి బాలేపల్లి నామినేషన్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: రాజమండ్రీ రూరల్ అసెంబ్లి నియోజక స్థానానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భల్లెపల్లి మురళీధర్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలను రాజమండ్రి రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్‌భరత్‌కు సోమవారం అందచేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

సీతంపేటలో పురందేశ్వరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు నియోజవర్గం సీతంపేట గ్రామంలో రాజమండ్రి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి జన్మదినం సందర్భంగా బిజెపి నాయకులు గండ్రోతు పవన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో నిడదవోలు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్, నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, జనసేన టిడిపి బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలంలోని కపిలేశ్వరపురంలో కొత్తపల్లి భాస్కరరావు రైతు వ్యవసాయ క్షేత్రంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. సుమారుగా మండలంలో 60 పంట కోత ప్రయోగాలు ఉండగా ఇప్పటివరకు 25 పంట కోత ప్రయోగాలు ఆయా రెవెన్యూ గ్రామాల్లో పూర్తికాబడినవి దిగుబడి ఎకరానికి 48 నుంచి 50 బస్తాలు దిగుబడి వస్తుందని వ్యవసాయ అర్థగణాంక శాఖ వారు అంచనా వేశారు. కపిలేశ్వరపురంలో నిర్వహించిన 2 (ఎఇఒ జెనరల్) పంట కోత మొదటి పంటకోత ప్రయోగం 5×5 చదరపు మీటర్‌కు 24.180కిలో గ్రాములు పంట కోత ప్రయోగం 5ఐ5 చదరపు మీటరుకు 23.850కిలో గ్రాములు దిగుబడి వచ్చింది. కార్యక్రమంలో పర్యవేక్షక అధికారి మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్, ఎంపీఓ పివిడి భవాని, పంట బిమా ఏజెంట్ జి నాగేంద్ర రావు, రైతులు కొత్తపల్లి భాస్కరరావు, అరిగేళ్ళ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆదిత్య ఫోరెన్సిక్‌లో ధరిత్రి దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల-సూరంపాలెం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ తరపున, ధరిత్రి దినోత్సవం పురస్క రించుకొని సూరంపాలెం పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్య క్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు (ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు) సుమారు 100 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ విభాగా ధిపతి ఎం గోవర్ధన్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పివి నాగేశ్వంరావు, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రామ్ యూనిట్ కోఆర్డినేటర్ బికె విద్యాసాగర్, స్టాఫ్ రిప్రజెంటేటివ్ బివిఎస్ఎస్ ఉదయ నాథ్ 38 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లు మరియు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మొక్కల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు.

బీజేపీని ఓడించాలి

విశాలాంధ్ర - రాజ మహేంద్రవరం: అంతర్జాతీయ మార్క్సిస్టు మహోపా ధ్యాయుడు రష్యా బోల్ష్ వీక్ విప్లవ రథసారథి కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి, భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీని రివిజనిస్టు మార్గంలోకి దారి మళ్లించిన శక్తులపై సిద్ధాంత సమరభేరి మోగించి సీపీఐ ఎమ్.ఎల్ పార్టీ ఆవిర్భవించి 55 సంవత్స రాలు అయిన సందర్భంగా ఏప్రిల్ 22న ఉదయం 12 గంటలకు స్థానిక వెంకటగిరి కొండ, బొమ్మూరు నందుగల ఐ యఫ్ టి యు కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాజమహేంద్రవరం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కోసూరి అప్పలరాజు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఏ వి రమణ మాట్లాడుతూ 19 69 మహోపాధ్యాయులు లెనిన్ శతజయంతి సిపిఐ ఎంఎల్ ఆవిర్భించిందని నక్సల్ బరీ,శ్రీకాకుళం, ముసహరీ, గోపి వల్లభాయ్ పూర్, తదితర రైతాంగ పోరాటాలు ఆనాడుభారత పాలకవర్గం అణిచివేతకు గురైనవిప్లవ రాజకీయాలను ప్రజల నుండి వేరు చేయలేకపోయారు దేశ వనరులను మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాద బడా కార్పొరేటర్లకు అప్పగించదానికి అడ్డంకిగా ఉన్న ప్రజలపై కమ్యూనిస్టు విప్లవ కారుల పై ముప్పట దాడి కి పూనుకుంది అన్నారు, ప్రజల వ్యక్తిగత మత విశ్వాసాలను, భావోద్వేగాలను రెచ్చగొట్టి ఎలాగైనా పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందాలని కుటిల రాజకీయాలు చేస్తుందన్నారు ఇటువంటి పాసిస్టి మతోన్మాద బిజెపి పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని అన్నారు సిపిఐ ఎంఎల్ ప్రజలకు ఎన్నో విజయాలు సాధించందన్నారు.ప్రజల విజయం కోసం ఎందరో కమ్యూనిస్టు విప్లవకారులు ఆత్మబలిదానం చేశారన్నారు. నూతన ప్రజాస్వామ్య విప్లవం చేయడం ద్వారానే సంపూర్ణ మార్పు రాగలదని ప్రజలను సంఘటిత పరచడం ద్వారానే మార్క్స్, లెనిన్, మావో ఆలోచన విధానం ద్వారా మాత్రమే నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం అవుతుందన్నార. కార్యక్రమంలో నాయకులు వాసంశెట్టి భద్రం, కే వెంకటలక్ష్మి, కే ఏ రాజు,ఏ ఐమావతి, ఐ ఎఫ్ టి యు సిహెచ్ సతీష్, వి సత్యనారాయణ, పి రాంబాబు, వి సతీష్,సిహెచ్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

యువతతో టీడీపీ సమావేశాల ఏర్పాటు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : మండలాల్లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే విధంగా యువతతో సమావేశాలు ఏర్పాటు చేసి , నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యితే ఏ రకంగా అభివృద్ధి జరుగుతుంది , ప్రజలకి ఏవిధంగా సంక్షేమా పథకాలు అందుతాయో క్షేత్ర స్థాయిలో యువతకి ప్రజలకి చేరేలా అందరికీ అర్థమయ్యేలా సమావేశాలు నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సూచించారని తెలుగుదేశం పార్టీ యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర పేర్కొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న వైసిపి

విశాలాంధ్ర - అనపర్తి : ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, సతీమణి ఆది లక్ష్మి ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. సోమవారం అనపర్తి మండలం లక్ష్మీ నరసాపురం, స్థానిక మహాలక్ష్మి పేట, వెంకన్న బాబు గుడి ఆలయ ప్రాంతాల్లో ఆదిలక్ష్మి, రంగంపేట మండలం వడిశలేరులో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి గడప గడపకు వెళ్ళి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ జగన్ ముఖ్యమంత్రి కావాలని కనుక ఫ్యాన్ గుర్తుకే ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, సర్పంచ్ గొల్లు హేమతులసి పడాల చంద్రకళ, ఇంకా పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
జనసేన నాయకులు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నామినేషన్, ఉప్పాడలో నిర్వహించు బహిరంగ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం ఎండపల్లి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మురళిశెట్టి సునీల్ కుమార్, మచ్చా అప్పాజీ, తలంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేడు పిఠాపురంలో నామినేషన్ భారీ స్థాయిలో అభిమానులు, జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొనడం జరుగుతుందని అలాగే సాయంత్రం ఐదు గంటలకు ఉప్పాడలో భారీ బహిరంగ సభ ఉన్నట్లు తెలిపారు. భారీ స్థాయిలో వచ్చే జనానికి ఎటువంటి ఇబ్బందులు కలకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు సానా నాగు, ఎం బుజ్జి, సత్య కాపు, కొండబాబు, ఎం మల్లి బాబు, దుర్గ గుండ్ర జగ్గారావు పాల్గొన్నారు.

అంబులెన్స్ డ్రైవర్‌కు సంవత్సరం జైలు శిక్ష

3000 రూపాయలు జరిమానా విధించిన పెద్దాపురం కోర్టు

విశాలాంధ్ర - గండేపల్లి : జనవరి 22, 2019వ తేదీన స్కూటీ పై వెళుతున్న వ్యక్తిని ఢీకొట్టిన అంబులెన్స్ డ్రైవర్ కేసులో పెద్దాపురం కోర్టు సోమవారం తీర్పును వెల్లడించింది. ముద్దాయికి ఒక సంవత్సరం జైలు శిక్ష 3000 రూపాయలు జరిమానా విధించినట్లు పెద్దాపురం కోర్టు మెజిస్ట్రేట్ హర్షవర్ధన్ తీర్పునిచ్చారు. వివరాల ప్రకారం. గండేపల్లి గ్రామ శివారుణ ఒక ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవరు స్కూటీ పై వెళుతున్న ఒక ఆసామిని గుద్దగా సదురు ఆసామి చనిపోయినట్లు ఇచ్చిన రిపోర్టుపై గండేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి పెద్దాపురం కోర్టులో చార్జ్ సీట్ వేయగా సోమవారం పెద్దాపురం కోర్ట్ తీర్పును వెల్లడించింది.

సీపీఐ ఎంఎల్ లిబరేషన్ ఎమ్మెల్యే అభ్యర్థి
ఏగుపాటి అర్జున్ రావు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏగుపాటి అర్జున్‌రావు నామినేషన్ సోమవారం దాఖలు చేశారు. ఆయన వెంట కాకినాడ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఎంపీ అభ్యర్థి బుగతా బంగారు రాజు, రేసుకట్ల సింహాచలం, మానుకొండ లచ్చబాబు, కె జనార్ధన్, నామినేషన్ వేస్తున్న ఏగుపాటి అర్జునరావు వెంట ప్రత్తిపాడు నియోజవర్గ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు, కార్యకర్తలు కలిసి తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ శ్రీనివాసరావుకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ముందుగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కాకర రత్న కుమారి, తాడి నాగేశ్వరరావు, తూము చల్లాబాబు, సేట్టి ఏసుబాబు, తాడి లక్ష్మణరావు, దుమ్ముల సింహాచలం, చిన్నం అర్జున్ రావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పురోహితులపై దాడులు అమానుషం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : వివాహాలు జరిపించే పురోహితులపై ఆకతాయిల దాడులు అమానుషమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోహితుల సంఘం సభ్యులు గాథావరుఝుల నరసింహమూర్తి ఓ పత్రికా ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 12వ తారీకున పిఠాపురం మండలం మూలపేట గ్రామం నందు వివాహం జరిపించుటకు వెళ్లిన పురోహితునిపై పలువురు ఆకతాయిలు వాటర్ ప్యాకెట్లు విసురుట, పసుపు కుంకుమ జల్లుట, పాత గుడ్డలు విసురుట వంటి జుగుప్సాకరమైన చర్యలకు పాల్పడడంతో ఆయన తీవ్రమైన మనస్థానానికి గురై ఆవేదన చెందారని, ఆ ఆకృత్యాలకు పాల్పడిన ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని నరసింహమూర్తి డిమాండ్ చేశారు. గౌరవప్రదమైన పూర్వహిత వృత్తిలో ఉన్న వారిపై ఇటువంటి దాడులు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నరసింహమూర్తి విజ్ఞప్తి చేశారు.

అట్టహాసంగా టీడీపీ అభ్యర్థి సుభాష్ నామినేషన్



విశాలాంధ్ర - కాజులూరు : టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ శ్రేణులతో రామచంద్రపురం టీడీపీ ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ సోమవారం అట్టహాసంగా ఆర్డీవో కార్యాలయంలోనామినేషన్ దాఖలు చేశారు. ముందుగా సుభాష్ ఒక సెట్ నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి ఎస్ సుధాసాగర్‌కు అందజేశారు. అనంతరం సుభాష్ భార్య లక్ష్మీసునీత, తండ్రి సత్యం ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నామినేషన్ వేసిన సమయంలో ఆయనతోపాటు పోలిశెట్టి చంద్రశేఖర్, రేవు శ్రీను, రాజా కాకర్లపూడి గోపాల్‌బాబు, దూడల శంకర నారాయణ ఉన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఉమ్మడి అభ్యర్థి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ నాకు అండగా నిలుస్తున్ననాయకులకు, నియోజకవర్గ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారన్నారు. ఎంత వ్యతిరేకత లేకపోతే నామినేషన్ ర్యాలీకి 25వేల పై చిలుకు పార్టీశ్రేణులు, అభిమానులు వచ్చారంటేనే వైకాపా పాలన అర్థమవుతుందన్నారు. నియోజకవర్గం ప్రజలు స్వచ్ఛందంగా కదలిరావడం నాకు ఎంతో సంతోషంగా ఉందని సుభాష్ అన్నారు. రేపు జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయ బావుటా రామచంద్రపురంలో ఎగరవేయడం ఖాయమని సుభాష్ ధీమా వ్యక్తం చేశారు. 20 వేల పై చిలుకు మెజార్టీతో గెలుపు ఖాయమని సుభాష్ అన్నారు. ఒకానొక దశలో కుర్రకారును కంట్రోల్ చేసేందుకు పోలీసులు కాస్తంత అత్యూత్సాం ప్రదర్శించారు. అయితే సుభాష్ ముందుగా అనుకున్న సమయానికి ముహూర్తం ప్రకారం తాళ్లపొలం సమీపంలో 10-48 నిమిషాలకు ఆయన నామినేషన్ పత్రాలపై సంతకాలు పూర్తిచేసినట్లు సమాచారం. ఈకార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ నాయకులు చుండ్రు వీర్రాజు చౌదరి, గుబ్బల, తదితరులు పాల్గొన్నారు.

ఐదు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి సోమవారం నలుగురు అభ్యర్థులు ఐదు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఆయా అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే వెంకటరావుకు అందజేశారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి (వైఎస్ఆర్సిపి) రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, ద్వారంపూడి మహాలక్ష్మి (వైఎస్ఆర్సిపి), కాట్రు నాగబాబు (తెలుగు నవగర్జన), మడికి ప్రభాకరరావు (స్వతంత్ర)ఒక్కొక్క సెట్ నామినేషన్ వేశారు. నామినేషన్‌లను ఈ నెల 25వ తేదీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు స్వీకరిస్తామని రిటర్నింగ్ అధికారి జే వెంకటరావు స్పష్టం చేశారు.

పదోతరగతి ఫలితాల్లో 96.08% ఉత్తీర్ణత

విశాలాంధ్ర - కరప : పదవతరగతి ఫలితాల్లో కరపమండలం 96.08% ఉత్తీర్ణత సాధించుట జరిగిందని మండల విద్యాశాఖాధికారి కెబి కృష్ణవేణి తెలిపారు. కరప మండలంలో తొమ్మిది జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలు గాను బాలురు 468 మంది, బాలికలు 418 మంది పరిక్షలకు హాజరుకాగ, బాలురు 447, బాలికలు 403 మంది మొత్తం 850మంది ఉత్తీర్ణులైనారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల నుండి 33 మందికిగాను పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధించారు. కరప మండలం నుండి కరప జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి బి షరిష్మా సాయి మహాలక్ష్మి 580 మార్కులతో ప్రదమ స్థానంలోను డి పూజ, బి అయ్యప్ప ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. విజ్ఞాన జ్యోతి నడకుదురు ప్రైవేటు పాఠశాల నుండి జి లక్ష్మిసిరి 586 మార్కులతో మండల ప్రదమస్థానం సాదించగా జె కమలాదేవి ద్వితీయ శ్రేణిలో నిలిచారు.

బోరు బావి నుంచి ఎగసిపడిన మంటలు

విశాలాంధ్ర - రాజోలు : మలికిపురం మండలం, దిండి గ్రామంలో బోరు బావి నుండి సోమవారం మంటలు ఎగిసిపడ్డాయి. కాసవరపు లంకలో చెరువు వద్ద ఆక్వా చెరువు నిమిత్తం బోరు వేస్తుండగా ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. మంటలను అదుపు చేసేందుకు స్థానికులు తీవ్రంగా ప్రయత్నించిన అదుపులోకి రాకపోవడంతో ఫైర్ సిబ్బందికి, ఓఎన్జీసీ సిబ్బందికి స్థానిక రైతులు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్, ఓఎన్జీసీ సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు. దీంతో స్థానిక రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

తాగు, సాగు నీరు అందించేందుకు ప్రణాళికలు
కూటమి అభ్యర్థి బత్తుల

విశాలాంధ్ర - రాజానగరం,సీతానగరం : సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన తరవాత నియోజకవర్గంలో ప్రజలకు గోదావరి జలాలను తాగు నీరుగా,రైతులకు రెండు పంటలకు సాగు నీరును అందించేందుకు పక్క ప్రణాళిక లు సిద్ధం చేశామని ఎన్డీఏ కూటమి అసెంబ్లీ బత్తుల బలరామ కృష్ణ అన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరితో కలిసి సోమవారం నామినేషను దాఖలు చేశారు.బత్తుల పేరుతో పాటుగా ఆయన సతీమణి బత్తుల వెంకట లక్ష్మీ పేరుతో కలిపి నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని ఆర్వో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ. చైత్ర వర్షిణికి నామినేషన్ల పత్రాలు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో,నియోజకవర్గంలో గెలిచేది ఎన్డీఏ కూటమి అభ్యర్థులేనని, కూటమి ప్రభుత్వంలో రైతుల కష్టలకు చెక్ పెడతామన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. నియోజకవర్గం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఓటమి భయంతో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. తనపై ఒక కేసు మాత్రం ఉండేదని, అది సైతం 90 రోజుల్లో లోక్ అదాలత్ లో డిస్మిస్ చేశారని చెప్పారు.తనపైనా నా సతీమణి వెంకటలక్ష్మి చేసిన ఆరోపణలు రుజువులు చేస్తే రాజకీయ నుండి తప్పుకుంటునన్నారు.రాజానగరంలో కూటమి అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణ విజయం ఖాయమా న్నారు.తొలుత గాదరడ,కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం,రాజానగరం సాయిబాబా గుడిలో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గంగిశెట్టి చంటిబాబు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు,టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు వంక మల్లికార్జున స్వామి,మాజీ ఎంపిపి బత్తుల త్రిమూర్తులు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా విశ్వరూప్ నామినేషన్

వేలాదిగా తరలివచిన అభిమానులు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం వైకాపా అభ్యర్థి పినిపే విశ్వరూప్ సోమవారం అట్టహాసంగా వేలాది మంది పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు సంఘీభావంగా వెంట రాగా అమలాపురం ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేశవ వర్ధన్ రెడ్డి ఎదుట రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఆయనకి డమ్మీ అభ్యర్థిగా సతీమణి పినిపే బేబీ మీనాక్షి కూడా రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఆయన వెంట ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, వైస్ చైర్మన్స్ తిక్కిరెడ్డి వెంకటేష్, నానిరాజు, వంటెద్దు వెంకన్నాయుడు, చెల్లుబోయిన శ్రీనివాస్, గొవ్వాల రాజేష్, దంగేటి దోళమని రుద్ర, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, జడ్పిటీసీలు గెద్దం సంపదరావు, పందిరి శ్రీహరి, ఇళ్ల శేషారావు, కొనుకు బాపూజీ, మోటూరి సాయి సత్యం కాపు, పెయ్యేలా విష్ణుమూర్తి, దంగేటి రాంబాబు గునిశెట్టి, చినబాబు మట్టపర్తి నాగేంద్ర, కుడుపూడి బాబు దొంగ చిన్న, వంకాయల కాశి విశ్వేశ్వరరావు, నాగారపు వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు. నామినేషన్ కార్యక్రమనికి సుమారు 15 వేల మంది హాజరై విశ్వరూప్‌కి బాసటగా నిలిచారు.

ప్రజల వద్దకే పాలన

వైసీపీ అభ్యర్థి అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ భార్య ధివ్యశ్రీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - కాజులూరు : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ. వలంటీర్ల వ్యవస్థతో ప్రజల వద్దకే సంక్షేమ పాలన అందుతుం దని రామచంద్రపురం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ భార్య పిల్లి ధివ్యశ్రీ అన్నారు. మండలంలోని ఆర్యావటంలో సోమవారం తన భర్త సూర్యప్రకాశ్కు మద్దత్తుగా ధివ్యశ్రీ ఇంటింట పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ కార్యాలయంలో చేయించుకోవలసిన ఏ చిన్న పనికైనా ప్రజలు జిల్లా, మండల కేంద్రాలకు వెళ్లి రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ముఖ్యమంత్రి జగనెమ్మోహన్రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి అన్ని శాఖల అధికారులను గ్రామ స్థాయిలో అందుబాటులో ఉంచారన్నారు. ప్రభుత్వం నుంచి జంగాల్సిన ప్రతీపని వలంటీర్ల ద్వారా సచివాలయ ఉద్యోగులే ప్రజల వద్దకు వచ్చి పూర్తిచేస్తున్నారన్నారు. గత పాలనలో అరకొరగా వచ్చే ప్రభుత్వ పథకాలు సైతం జన్మభూమి కమిటీ సిఫార్సుల పేరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే ఇచ్చేవారని సామాన్యులకు న్యాయం జరగాలంటే దూరుల చుట్టు తిరగాల్సి వచ్చేదన్నారు. రాష్ట్రంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తూ గత తెలుగుదేశం హయాంనుంచి పాతుకుపోయిన దూరీ వ్యవస్థకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చెల్లుచీటి పలికారన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలంటే సీఎం వైఎస్ జగనెమ్మోహన్రెడ్డి మరో సారి ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాత భారతి. గ్రామ సర్పంచ్ వాసుం సూర్యవతి, ఎంపీటీసి రాయుడు ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.